క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో షబే మేరాజ్

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు షబే మేరాజ్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. రాత్రి ఆయా మసీదుల్లో నమాజ్ చేశారు. నమాజు అనంతరం మసీదుల్లో మతపెద్దలు ధార్మిక సందేశాలు ఇచ్చారు. అల్లా చివరి దూత మహ్మద్ ప్రవక్త (స.అస) సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ధనవంతులు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని కోరారు.

బొటానికల్ గార్డెన్ సందర్శన



జడ్చర్ల టౌన్: పట్టణంలోని డా. బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణంలో ఉన్న బొటానికల్ గార్డెన్‌ను గురువారం కల్వకుర్తి కృష్ణవేణి డిగ్రీకళాశాల విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పియాచిన్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య గార్డెన్‌లో పెంచుతున్న ఔషధ మొక్కలు తదితరాలపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు చంద్రమౌళి, రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మండల కేంద్రంలోని బీసీకాలనీకి చెందిన గాంధీయాదవ్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళి అర్పించారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచనతో అంత్యక్రియల కోసం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్‌షఫి, యూత్ మండలాధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి, పరుశరాములు, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

కరపత్రం విడుదల



భూత్పూర్: దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రామ్మోహన్ అన్నారు. గురువారం భూత్పూర్‌లో మండల సమావేశంలో కరపత్రాలను విడుదల చేశారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి ఎర్ర నర్సింహులు, కోశాధికారి ఆంజనేయులు ఉన్నారు.

మహమ్మదాబాద్: రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సిములు మండలంలో నిర్వహించిన కరపత్రాల విడుదల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, రాజు, కేశవులు, నర్సిములు, లక్ష్మయ్య, అంజిలయ్య, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత



రాజాపూర్‌లో స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న అధికారులు

రాజాపూర్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని మండల ప్రత్యేక అధికారి ఇందిర పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 15 వరకు స్పెషల్‌డ్రైవ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎంపీపీ సుశీల, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, నాయకులు నరహరి, శ్రీధర్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, రమణ, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు. మొకర్లాబాద్‌లో ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొని మాట్లాడారు.

చిన్నచింతకుంట: మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యక్రమాల్లో తహసీల్దార్ సి.కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ రఘు తదితరులు పాల్గొని సూచనలు చేశారు.

గండీడ్: వెన్నాచేడ్, గండీడ్, కొంరెడ్డిపల్లి, సల్కర్‌పేట్, రంగారెడ్డిపల్లి, పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, రుసుంపల్లి తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారు.



వెన్నాచేడ్‌లో..



మొకర్లాబాద్‌లో..



ఉంధ్యాలలో..

ఘనంగా మహా పడిపూజ

చిన్నచింతకుంట: చిన్నవడ్డేమాన్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం అర్చకులు వీరేశం ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. గణపతిపూజ, కలశారాధన, శ్రీశైల మల్లికార్జున స్వరూప పార్థివలింగ అర్చన చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ కుమార స్వామి, సురేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వట్టెం రాము, వట్టెం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పూజ నిర్వహిస్తున్న అర్చకులు

బాలిక అదృశ్యం

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రానికి చెందిన బాలిక(14) అదృశ్యమైనట్లు ఎస్ఐ కె.సుజాత తెలిపారు. గ్రామానికి చెందిన బాలిక బుధవారం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లోంచి బయటకు వెళ్లిందని వివరించారు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికారు. ఫలితం లేకపోవడంతో బాలిక తల్లి గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వేతన పెంపు అందరికీ వర్తింపజేయాలి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు పెంచిన వేతనం రూ.వెయ్యి అన్ని కేటగిరిలకు వర్తింపజేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ కోరారు. ఈ మేరకు గురువారం మేనేజర్ నరేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. రూ. వెయ్యి పెంచటాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే వాటర్‌మెన్, ఎలక్ట్రీషన్, బిల్‌కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు సైతం పెంచాలన్నారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, కృష్ణ, వెంకటయ్య, యాదయ్య, చంద్రమౌళి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పదిరోజుల్లో ఇంటర్నల్ మార్కులు ఇవ్వాలి



నవాబుపేట: పది రోజుల్లో మండలంలోని పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల జాబితా అందించాలని ఎంఈఓ రాజునాయక్ సూచించారు. గురువారం ఎంఆర్‌సీలో జీహెచ్ఎంల సమావేశంలో మాట్లాడారు. హెచ్ఎంలు నాగ్యనాయక్, దశరథ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి



యన్మన్‌గండ్లలో మాట్లాడుతున్న శాంతికుమార్

మిడ్జిల్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని బీజేపీ కార్యవర్గ సభ్యులు తిరుపతి సూచించారు. గురువారం దోనూర్‌లో గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యదర్శి విష్ణు, శివకుమార్, మల్లేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

జడ్చర్ల: పట్టణంలో గురువారం బీజేపీ నాయకులు గావ్‌చలో ప్రారంభించారు. కన్వీనర్ సామల నర్సింహులు, ప్రవాసీ రేణువతి, విష్ణు, జగదీష్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేస్తారని.. దేశ ప్రజల ఆకాంక్ష అదేనని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ అన్నారు. గురువారం యన్మన్‌గండ్లలో గావ్‌చలో అభియాన్‌లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ వల్ల దేశం ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం మోదీ నేతృత్వంలో ఎంతో ముందుకు పోతున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజు, శ్రీను, మల్లేష్ తదితరులు ఉన్నారు.

జడ్చర్ల టౌన్: బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మున్సిపాలిటీలో వాల్ పెయింటింగ్ అభియాన్ ప్రారంభించి మాట్లాడారు. మరోసారి మోదీ సర్కార్ అంటూ గోడలపై రాయించారు. పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సీతారం, కృష్ణయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలమూరు: మున్సిపాలిటీలోని బోయపల్లిలో గురువారం నిర్వహించిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతో పాటు 47వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడకుల బాలరాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ హరికృష్ణ, కృష్ణవర్ధన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాచాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణపేట రూరల్ : అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ సిద్ధం చేసిన నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో యాదవ కులాన్ని అభివృద్ధి చేస్తూ, గొర్రెల కాపర్ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య, రాజేందర్, రమేష్, రవికుమార్, జిల్లా అధ్యక్షులు తిరుపతి యాదవ్, గోపాల్, బాలప్ప, రఘు, నర్సింహులు, తిరుమల యాదవ్ పాల్గొన్నారు.

తాగునీటి 'కటకట'



వెన్నాచేడ్‌లో ట్యాంకరు ద్వారా నీటి సరఫరా

- 'మిషన్ భగీరథ' సరఫరాకు ఆటంకాలు
- రోడ్డుపనుల నేపథ్యంలో తరచూ లీకేజీలు
- ఇబ్బందులు పడుతున్న జనం



గండీడ్ మండల కేంద్రంలో మిషన్‌భగీరథ నూతన లైన్ ఏర్పాటు పనులు

గండీడ్: మండు వేసవి రానేలేదు. ఎండలు ముదరనే లేదు. కానీ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అప్పుడే నీటి లభ్యత కష్టాలు ఆరంభమయ్యాయి. తరుచుగా మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలగడం, స్థానికంగా గతంలో ఉన్న బోర్లు వంటి వనరులు సక్రమంగా పని చేయక పోవడం వంటివి ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు భూగర్భజలం సైతం అడుగంటుతోంది. ఫలితంగా గ్రామాల్లోని ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారు. ఉమ్మడి గండీడ్‌లో 49 గ్రామపంచాయతీలు ఉండగా 93 ట్యాంకులు, గ్రామానికి ఒకటి పెద్ద గ్రామాల్లో 5 వరకు సింగిల్ ఫేజ్ మోటార్లు ఉన్నాయి. మిషన్ భగీరథ వంటి వనరులు ఉన్నా తంటాలు తప్పడం లేదు.

భగీరథ సరఫరా సమస్యలు ఇలా..

ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో తరచూ ఆటంకాలు ఎదురవుతున్నాయి. మొదట్లో మెరుగ్గా ఉన్నా తర్వాత అన్ని గ్రామాలకు తరుచుగా నీటి కష్టాలు తప్పడం లేదు. వెన్నాచేడ్, కొంరెడ్డిపల్లి, గండీడ్, ఆశిరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, జిన్నారం తదితర గ్రామాల్లో తరుచుగా నీటి సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. సంగాయిపల్లి, సంగాయిపల్లి తండా, మన్సూర్‌పల్లి తండా, రాకాసుల బండ తండాల్లో తాగునీటికి ఎప్పుడు పడితే అప్పుడు సరఫరాలో సమస్యలు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోవిందుపల్లి, గోవిందుపల్లి తండా, పీర్ల బండ తండా, ధర్మాపూర్ తదితర గ్రామాలకు మిషన్ భగీరథ కింద ట్యాంకులు నిర్మించి పైపులైన్లు, నల్లాలు బిగించడం కూడా పూర్తిచేశారు. కానీ ఒక్కరోజు కూడా నీటి సరఫరా జరగలేదు. ప్రతి జనరల్ బాడీ సమావేశాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చినా... చివరకు సర్పంచుల పదవీకాలం పూర్తయినా ఇప్పటికీ సమస్యలు అలానే మిగిలిపోయాయి.

రోడ్డు పనులతోనూ..

ఉమ్మడి మండలంలో రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలోనూ తరచూ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం మహమ్మదాబాద్ పరిధిలో వెంకట్‌రెడ్డిపల్లి గేటు నుంచి గండీడ్ పరిధిలో జానంపల్లి వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో తరుచుగా పైపులైన్లు పగిలిపోతున్నాయి. దీని వల్ల నాలుగైదు రోజులకోసారి సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. కల్వర్టుల నిర్మాణం చేసేచోట గానీ.. సైడ్‌లకు రోడ్డు తవ్వుతున్నపుడుగానీ పైపులైన్లు డ్యామేజ్ అవుతున్నాయి. దీంతో నీరంతా అక్కడే లీకవుతోంది. వీటిని మరమ్మతుకు రోజుల సమయం పడుతోంది. కాగా ప్రస్తుతం మెయిన్ లైన్ భూమిలో నుంచి తీసి రోడ్డు విస్తరణకు అనుగుణంగా తిరిగి వేస్తున్నారు. దీనివల్ల నెలరోజులుగా నీటి సరఫరాకు బాగా అంతరాయం కలుగుతోంది. ఒక్కోసారి వారం పదిరోజులు కూడా సరఫరా ఉండడం లేదు. పలుసార్లు శ్రీశైలం నుంచి వచ్చే పైపులైన్లు కూడా పాడవ్వడంతో నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో గ్రామాల్లో ప్రజలు నీటికోసం నానాతంటాలు పడుతున్నారు.

పనిచేయని బోర్లు...

మిషన్ భగీరథ అమలులోకి వచ్చాక గ్రామాల్లో ఉన్న పాత వనరుల్లో సగానికి పైగా తగ్గించారు. గండీడ్ మండలానికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో ఉన్నతాధికారులు పలుమార్లు సందర్శించి పాతవనరులను కొంత మేర వాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం అవి చాలా వరకు పనిచేయడం లేదు. కాలిపోయిన వాటికి తోడు బోర్లలో నీటి మట్టం కూడా తగ్గుతూ వస్తోంది. ఫలితంగా గ్రామాల్లో నీటి సరఫరా కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్లకు, పంచాయతీ కార్యదర్శులకు తాగునీటి సమస్య పరిష్కరించడంలో ఇబ్బందులు తప్పడం లేదు. సొంతంగా డబ్బు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఇప్పటికే చాలా గ్రామాల్లో గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వేసవి రాకముందే గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు పూర్తవ్వగానే పునరుద్ధరిస్తాం

జాతీయ రహదారి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో పైపులైన్లు పాడవుతున్నాయి. కొన్నిచోట్ల పాతలైను నడిరోడ్డులో ఉండడంతో రోడ్డు విస్తరణ కారణంగా తొలగించి రోడ్డు చివరన వేస్తున్నారు. దీనివల్ల నీటి సరఫరాకు ఇబ్బంది తలెత్తుతోంది. రోడ్డు పనులు పూర్తి కాగానే పూర్తిస్థాయిలో నీటి సరఫరా పునరుద్ధరిస్తాం.

– అనిల్‌కుమార్,
మిషన్ భగీరథ ఏఇ, గండీడ్

ట్యాంకర్ల ద్వారా సరఫరా

మిషన్ భగీరథ నీరు అందని చోట గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. కొన్ని గ్రామాల్లో గ్రావిటీ కారణంగా పూర్తిగా నీరు రావడం లేదు. అలాంటి చోట స్థానిక వనరులు వాడుకోమని చెప్పాం. ఉన్నతాధికారులు కూడా వెసులు బాటు కల్పించారు. సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– శంకర్‌నాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ,
ఉమ్మడి గండీడ్ మండలం

సులభ పద్ధతుల్లో బోధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్

చిన్నచింతకుంట: విద్యార్థులకు అర్థమయ్యేలా సులభ పద్ధతుల్లో పాఠాలు బోధించాలని ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం బండ్రవల్లిలో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రేరణ ప్లాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ సభ్యులు శాంత, చిరంజీవి, కాంప్లెక్స్ హెచ్ఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'మీటర్ రీడింగ్' కార్మికుల సమస్యలు తీర్చాలి



వినతిపత్రం సమర్పిస్తున్న మీటర్‌రీడర్లు

జడ్చర్ల టౌన్: మీటర్ రీడింగ్ చేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జడ్చర్ల విద్యుత్ డివిజన్ కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 2వేల మంది మీటర్ రీడర్స్‌గా పనిచేస్తుండగా టీఎస్ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 800మంది పని చేస్తున్నట్లు వినతిపత్రంలో పొందుపర్చారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ పరిధిలో 80లక్షల మీటర్లు ఉండగా 40లక్షల మీటర్లు తాము రీడింగ్ చేస్తున్నామని.. మిగిలినవి ప్రైవేట్ వారితో చేయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి మొత్తం తామే చేసేలా చూడాలని కోరారు.

ఆటో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారు



మాట్లాడుతున్న రాములుయాదవ్

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆటో కార్మికులకు అండగా ఉంటామని మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పడం విడ్డూరంగా ఉందని ఐఎన్‌టీయూసీ జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు రాములుయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రోడ్డు సేఫ్టీయాక్ట్ కింద ఆటో ఫిట్‌నెస్‌కు ఫెనాల్టీ వేసింది గత ప్రభుత్వమేనని అన్నారు. సీఎం ఆధ్వర్యంలో త్వరలో రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కానుందన్నారు. ఈ బోర్డుతో ఆటో కార్మికులకు ఎన్నో సౌకర్యాలు లభించనున్నాయని తెలిపారు. సమావేశంలో నాయకులు బాబుమియా, మహేష్‌కుమార్, గోపాల్ పాల్గొన్నారు.

విశ్వశాంతి కోసం మహాపాదయాత్ర



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

భూత్పూర్: విశ్వ శాంతి కోసం మహాపాదయాత్ర చేపడుతున్నట్లు సంకల్ప దీక్షా పారాయణులు శ్రీ గట్టు అరుంధతి రంగాచార్యులు అన్నారు. గురువారం లక్ష్య సాధన ఫౌండేషన్ సహకారంతో గడప గడపకూ గోవు, గోవిందుడు, గీత, శ్రీవారి తిరుమల మహా పాదయాత్రలో భాగంగా మున్సిపాలిటీలో కార్యక్రమంలో మాట్లాడారు. చైర్మన్ బస్వరాజ్ గౌడ్, అశోక్ గౌడ్, మురళీధర్ గౌడ్, ఆంజనేయస్వామి ఆలయ భక్త బృందం పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. గతనెల 21న ప్రారంభమైన పాదయాత్ర గురువారం భూత్పూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రామలింగేశ్వర ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో భాగంగా విష్ణు సహస్ర నామ పఠనం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే మూడు రోజుల్లో పూర్తిచేయాలి



మాట్లాడుతున్న అధికారులు

గండీడ్: గ్రామాల్లో గ్యాస్ సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్లకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుడి పేరు, గ్యాస్ కనెక్షన్ నంబరు, ఆధార్ నంబరు, కంపెనీపేరు తదితర వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు.

కోయిల్‌కొండ: తహసీల్దార్ భరత్, ఎంపీడీఓ జయరాములు గురువారం మండల కేంద్రంలో గ్యాస్‌సిలిండర్ వెరిఫికేషన్‌ను పరిశీలించారు. ప్రజాపాలనలో రూ. 500 గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో చాలా వరకు తప్పుగా నమోదు చేశారని అన్నారు. కావున సిబ్బంది పూర్తిస్థాయిలో అర్హులను గుర్తించాలని సూచించారు. అనంతరం దమాయపల్లి పరిధిలోని జయనగర్‌తండాలో తాగునీటి లీకేజీ లీకేజీ మరమ్మతు పనులను ఎంపీడీఓ పరిశీలించారు.

మహిళలకు సముచిత స్థానం

అడ్డాకుల: కాంగ్రెస్ అభ్యున్నతికి అందరు కృషి చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భీమకవి వసంత అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎంపీటీసీ శకుంతల ఆధ్వర్యంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌లో పార్టీలో మహిళలకు సముచిత స్థానం ఉందని.. ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందజేశారు. వెంకట్‌లక్ష్మి, నవనీత, విజయలక్ష్మి, లత తదితరులు ఉన్నారు.



నియామక పత్రాలను అందజేస్తున్న వసంత

మాజీ సర్పంచులకు సన్మానం



మాజీ సర్పంచులతో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

అడ్డాకుల: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచుల పాత్ర మరువలేనిదని జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పెద్దమునుగల్‌చేడ్‌లో గురువారం మండలంలోని మాజీ సర్పంచులు, ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఆప్షన్ మహిమూద్, మాజీ సర్పంచులు జయన్నగౌడ్, శ్రీకాంత్, విజయలక్ష్మి, కల్పన, సుజాత, భాగ్యలక్ష్మి, సుమతమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

'నిలువు రాళ్లు' విద్యా మాసపత్రిక అందజేత

కోస్గి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన పలు కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన 'నిలువు రాళ్లు' విద్యా మాస పత్రికకు సంబంధించి ప్రారంభ సంచికను గురువారం పలువురు అధికారులకు అందజేశారు. విద్యా శాఖ డీఆర్పీ వీరు మల్లేష్, సీఆర్పీలతో కలిసి కొడంగల్ క్యాంప్ కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితోపాటు కోస్గిలో తహసీల్దార్ శ్రీనివాసులుకు, ఎంపీడీఓ కాళప్పకు ఆయా అధికారుల కార్యాలయాల్లో కలిసి ప్రారంభ సంచికలను అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు జియోద్దీన్, బాల్‌రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
Mahabubnagar ... Thallapalli Srinivas S/o T.Narayana, aged 45 years, Occ: Business, R/o H.No. 1-10-79, Shashab Gutta, Mahabubnagar. Property ... (Mortgage) ...
Residential house open plot Nos.10 & 10/A extent 440 sq.yards, in Sy.No.227/A2 & 227/9, situated within the limits of Boyapally, Mahabubnagar.
East : 20 ft road, West : Land of others, North : Plot No.11, South : Land of others
Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760